మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట





ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న బాధిత రైతులు

## భూ నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతి...

**వెల్దండ, నవంబర్ 22, ప్రభాతవార్త:** కేఎల్ఐ డీ-82 కాల్వల నిర్మాణంలో భాగం గా భూములు కోల్పోయిన రైతులకు నేటికి నష్ట పరిహారాన్ని ప్రభుత్వం చెల్లిం చలేదని బాధిత రైతులు మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మొర పెట్టుకున్నారు. మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కేఎల్ఐ లో భూములు కోల్పోయామని, నేటికి ప్రభుత్వం అందిస్తామన్న నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి కోసం రైతులు సాగు చేసుకునే భూములను ఇవ్వడం అభినందనీయమని, ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారంలో జాప్యం జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు సురేందర్‌రెడ్డి, రాములు, రాజశేఖర్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో వనపర్తి..
# ఆదర్శంగా నిలవాలి..!

**వనపర్తి మార్కెట్ పనులు వేగంగా చేపట్టాలి**
**ప్రణాళికాబద్ధంగా వనపర్తి అభివృద్ధి చేపడుతున్నాం**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**





మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి

వనపర్తి ప్రతినిది, నవంబరు 22 ప్రభాతవార్త : అభివృద్ధిలో వనపర్తిని ఆదర్శంగా నిలుపుతామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్ పనులు ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం రాజపేట సమీపంలో నూతన పార్కు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల రోడ్ల విస్తరణను ప్రజల సహకారంతో పూర్తి చేస్తున్నామని, వనపర్తి చుట్టు ఉన్న చెరువులను పటిష్టం చేయడంతో జిల్లా కేంద్రం లో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. అత్యధికంగా జిల్లాలోనే భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మార్కెట్‌ను రూ. 49 కోట్లతో నూతనంగా నిర్మించామని, రూ. 4 కోట్లతో ఎకో పార్కును అభివృద్ధి చేశామన్నారు. రూ. 2 కోట్లతో వేసైడ్ మార్కెట్ నిర్మిస్తున్నామని, నగరం నాలుగు దిక్కులా సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని ఈపనులన్ని ముఖ్యమంత్రి సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మంత్రి వెంట కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు:మాజీ మంత్రి నాగం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 22 ప్రభాతవార్త :** తెల్కపల్లి జడ్పీటిసి వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని రద్దు చేయాలని, రైతుల రుణమాఫీని అమలు చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈనెల24న నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీనేత నాగం జనార్ధన్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్న కార్యక్రమం విజయవంతం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చినట్లు ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మంత్రి హరీష్‌రావు 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్లను సరఫరా చేస్తామని ప్రకటించడం దారుణంగా ఉందని 8 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని సౌకర్యాలు మెరుగుపరిచారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిలో మేమే ప్రత్యామ్నయం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఒక్కో రూపంలో ఉద్యమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. తెల్కపల్లి జడ్పీటిసి ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా రావడం ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు. గతంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుమిత్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ జడ్పీటిసి అభ్యర్థి తప్పుడు నివేదికను అందించారని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు న్యాయస్థానం సరైన తీర్పు ఇచ్చిందన్నారు. ఇటీవల ఎమ్మెల్యే గ్రామాల పర్యటనలో డబ్బులు పెట్టి గెలుస్తానని ప్రకటించడం దారుణమని మండిపడ్డారు. ఈసమావేశంలో రోహిణి గోవర్ధన్‌రెడ్డి, అర్థం రవి, బాలగౌడ్, నారాయణగౌడ్, పాండు, లక్ష్మయ్య, మల్లయ్యగౌడ్, సలీం, అహ్మద్‌పాష, చంటి, శ్రీను పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం

● వార్త ఎఫెక్ట్..

## ఆశ్రమ పాఠశాల ఆగడాలపై
# ప్రజా ప్రతినిధుల ఫైర్..

**సఖ్యతతో విధులు నిర్వహించాలని.. సూచన మెనూ పాటించడం లేదని ఆగ్రహం**

ఖిల్లాఘనపురం, నవంబరు 22 ప్రభాతవార్త : ఆశ్రమ పాఠశాలలో ఆగడాలు చూడతరమా అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన వార్తపై ప్రజా ప్రతినిధులు అధికారులలో చలనం కలిగింది. వనపర్తి జిల్లాలోని ఏకైక గిరిజన ఆశ్రమ పాఠశాల ఆగడాలపై మంగళవారం ఎంపిపి కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంట సిబ్బందిపై ఫైర్ అయ్యారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో చేసిన సాంబార్ పలుచగా ఉండి రాత్రికి సరిపోయేలా ఒకేసారి చేయడంపై సాంబార్‌లో నీళ్ల, మిర్చి పొడి మాత్రమే ఉందని ప్రజాప్రతినిధుల్లో ఒక్కసారిగా ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అదే సమయంలో డిటిడిఓ శ్రీనివాసులు చేరుకుని సిబ్బందిని వెనకేసుకొస్తున్నట్లుగా మాట్లాడడంతో ఎంపిపి, సర్పంచ్‌లు వ్యతిరేకించారు. ప్రతిరోజు భోజనంలో రాళ్లు, పురుగులు రావడం సర్వసాధారణంగా మారిందని మెనూ పాటించడం లేదని విద్యార్థులు ముక్తకంఠంతో ప్రజా ప్రతినిధులముందు వాపోయారు. నేటి నుండి మెనూ ప్రకారం భోజనం అందించకపోతే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఎంపిపి కృష్ణ నాయక్ హెచ్చరించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తరచుగా తగాదాలు పడుతున్నారని కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఒక ఉపాధ్యాయుడుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం అధికారులకు సరెండర్ చేయడం ఏంటని ఎంపిపి కృష్ణ నాయక్ ప్రధానోపాధ్యాయురాలు నిలదీశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించిందని ప్రజా ప్రతినిధులు ఆగ్రహంతో ఊగిపోయారు. వార్తా కథనాలపై స్పందిస్తూ ఆశ్రమ పాఠశాలలో ఆగడాలు ఎందుకు జరుగుతున్నాయని అన్నారు. ఉపాధ్యాయుల్లో సఖ్యత లేని విషయం మండలంలో ప్రచారం అవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సఖ్యతతో మెలగాలని రాతపూర్వకంగా రాయించుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో పనిభారం పెరుగుతుందని ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపిపి కృష్ణనాయక్ హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది హద్దులు దాటి ప్రవర్తిస్తే చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కృష్ణనాయక్, ఎంఈఓ ఉషారాణి, సర్పంచ్‌లు పినానాయక్, బాల ఆంజనేయులుగౌడ్, నరేష్‌నాయక్, గ్రామ పెద్దలు లక్ష్మణ్ నాయక్, యాదయ్య, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు చిరంజీవిగౌడ్, కిరణ్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలలో సాంబార్‌ను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



పాఠశాలలో సమస్యలపై డిటిడిఓను నిలదీస్తున్న ఎంపిపి

## విద్యాశాఖ మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని మంగళవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మంత్రి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో తుక్కుగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్రాం, వెల్దండ మాజీ ఎంపీటీసీ లింగం తదితరులు ఉన్నారు.



విద్యాశాఖ మంత్రితో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్

## పరిశ్రమల దరఖాస్తులు పెండింగ్ లేకుండా అనుమతులివ్వాలి

**మహబూబ్‌నగర్, నవంబరు 22 ప్రభాతవార్త :** పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అనుమతులివ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి పరిశ్రమల అభివృద్ధి కమిటి, టిఎస్ఐ పాస్ సమావేశంలో మాట్లాడుతూ వివిధపరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను సంబంధితశాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. సమయానికి మించి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుకోవద్దని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో అన్నిదరఖాస్తులను సకాలంలోనే పరిష్కరించడం, అనుమతులు ఇస్తుండడం పట్ల అభినందనలు తెలిపారు. టిఎస్ ఐపాస్ దరఖాస్తులతోపాటు, టీప్రైడ్‌కింద వచ్చిన దరఖాస్తులపై కూడా సమావే శంలో సమీక్షించారు. జిల్లాపరిశ్రమల మేనేజర్ వి.బాబురావు, ఆర్డీఓనరేష్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సుధాకర్, గ్రౌండ్ వాటర్‌డిడి రాజేందర్, ఎల్డిఎం కె.భాస్కర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి సాయిదివ్య, ఎస్సీ కార్పోరేషన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, డిటిడబ్ల్యు చత్రునాయక్, ఎటిఓ ప్రతాప్, ఏసిటిఓ ఖాజా నజీముద్దిన్, డిటిసిపిఓ శేఖర్ హాజరయ్యారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిద్దాం..

**పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నడుం బిగించాలి**
**డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**

**అచ్చంపేట, నవంబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ తరపున రాజీలేని పోరాటం కొనసాగిద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్‌క ర్నూల్ జిల్లా కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం అచ్చంపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ముందు ఎన్నోపార్టీలు వచ్చి పోయాయని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిం చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై రాజీలేని పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న పరిణామాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో బూత్ కమిటీలు, యూత్ బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గ్రామాలలో పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంఘటితంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు, పార్టీ అభిమానులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు వంశీకృష్ణతో పాటు మండలపార్టీ అధ్యక్షుడు నర్సయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి రామనాథం, గురజాల మాధవరెడ్డి, రఘునాయక్, యూత్ అధ్యక్షులు అజయ్, పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీశంకర్, మండలయూత్ అధ్యక్షుడు దశరథ్, సుశీల, రవిందర్, రాహుల్‌రెడ్డి, శంకర్, మల్లేష్, రాఘవులు, బాబా, మహబూబ్‌అలీ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



చందాపూర్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు డా. వంశీకృష్ణ

## పట్టణ ప్రగతిలో చేపట్టిన పనులు..
# వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

**నారాయణపేట, నవంబరు 22 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, పట్టణ ప్రగతిలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలపై అడిగి తెలుసుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో మరుగుదొడ్లు, కూరగాయల కొనుగోలుకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలలో నిరంతరం జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా చూడాలన్నారు. వార్డుల వారిగా చెత్త సేకరణ ఆటోలను ఇదివరకే సేకరించడం జరుగుతోందన్నారు. శానిటేషన్ విషయంలో అలసత్వం వహించరాదన్నారు. మురుగుకాల్వల శుభ్రత, రోడ్ల వెంబడి పరిశుభ్రతలను పాటించాలన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డు పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఇండ్లలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతోందన్నారు. డంపింగ్ యార్డులో రోడ్‌ల నిర్మాణం అవసరమైన చోట రోడ్డును వేసుకోవాలని ఆదేశించారు. మక్తల్ మున్సిపాలిటీలో ఇదివరకే డంపింగ్ యార్డు వినియోగంలో ఉందని అక్కడ తడి, పొడి చెత్తను వేరుచేసి కృత్రిమ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. జిల్లాకేంద్రంలో మిషన్ భగీరథ ప్రతి వార్డులకు చేరవేయాలని ఎక్కడైనా పైప్‌లైన్‌లు పనులు మిగిలినవి ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించాలన్నారు. మక్తల్, కోస్గిలలో కూడా త్వరగా మిషన్ భగీరథ నీటిని అందించేటట్లు చర్యలు చేపట్టాలని వారం రోజులలో ప్రతి ఇంటికి నీటిని అందించాలన్నారు. నారాయణపేట మున్సిపాలిటీలలో విద్యుత్ స్థంభాలను బిగించాలన్నారు. ఎక్కడైనా అందకారంలో ఉంటే వెంటనే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ ద్వారా లైటింగ్‌ను అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలలో దోభీ ఘాట్‌ల నిర్మాణ పనులను మొదలు పెట్టాలన్నారు. వైకుంఠ ధామాలలో సిటింగ్ హాల్, మూత్రశాలలు, నీటి సౌకర్యం, సిసి రోడ్లు నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. పనులను మొదలుపెట్టడం జరిగిందని త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. వీర సవర్కర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో పార్కు నిర్మాణ పనులు పూర్తి చేసి పార్కును అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంటర్నల్ సిసి రోడ్డు, మురుగు కాలువల నిర్మాణాలు జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నర్సరీల ద్వారా వచ్చే హరితహారంకై కావలసిన మొక్కలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలం ఉన్నచోట ప్రకృతి వనాల ఏర్పాటుకు సిద్ధం చేయాలని స్థలాలను పరిశీలించి ప్రకృతి వనాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల తరలింపుకు తగిన చర్యలు తీసుకోవాలని యజమానులకు సూచన ఇచ్చి వారిలో చలనం లేకపోతే పశువర్ధకశాఖ అధికారులతో వైద్యాన్ని అందించి గోశాలకు తరలించాలన్నారు. పందుల తరలింపుకై చర్యలు తీసుకోవాలని అవసరమైతే పోలీస్ సహకారంతో తరలింపుకై చర్యలు చేపట్టాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌భాస్కర్, మున్సిపల్ కమిషనర్లు సునిత, మల్లికార్జున్, పూర్ణచందర్, ఏఈలు మహేష్, లాలప్ప, యూసుఫ్, అజిమ్, రాజునాయక్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

## రాజీమార్గం రాజమార్గం..!
### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. స్వరూప

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 22 ప్రభాతవార్త :** చట్ట పరిధిలో పరిష్కారానికి నోచుకోని కేసుల విషయంలో నెలల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే బదులు కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమమని నాగర్‌కర్నూల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.స్వరూప సూచించారు. నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల లీగల్ సెల్ జిల్లా కోర్టు ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప మాట్లాడుతూ పేదవారికి కోర్టుల ద్వారా ఉచిత న్యాయసహాయం అందిస్తున్నామని, తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి రూ. 3 లక్షలలోపు తలసరి ఆదాయం ఉన్నవారు అవసరమైతే ఉచిత సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. పేదవాడి చట్టమైన న్యాయ సేవ అధికారచట్టం 1987లో రూపొందించినప్పటికి తదుపరి అనేక సవరణలు చేసిన మీదట 1995 నవంబర్ 9 నుండి దేశమంతటా దీనిని కేంద్ర చట్టంగా అమలు చేసిందని గుర్తుచేశారు. ఈ చట్టం ప్రకారం న్యాయం అందరికి సమానంగా లభించాలన్నారు. పిల్లలను తప్పకుండా చదివించాలని ఇంటి నుంచి మార్పు ప్రారంభమవుతుందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి మౌనిక మాట్లాడుతూ పిల్లలపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, వారి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి హక్కులను కాపాడడానికి అందరూ కృషి చేయాలన్నారు. బాలల హక్కులు, బాలల పరిరక్షణ అంశాల గురించి నేడు పిల్లలతో ప్రమేయం కలిగి ఉండే ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పిల్లల రక్షణ చర్యలకు సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలన్నారు. ఇల్లు తరువాత పాఠశాలలే బాలలకు సురక్షితమై నవని, పిల్లలకు సంతోషాన్ని అందిస్తాయన్నారు. కాబట్టి పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న అమ్మాయిలను తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, న్యాయవాదులు రాజశేఖర్, హర్షవర్ధన్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, తిరుపతయ్య, మాధవ లక్ష్మణ్, బ్రహ్మేశ్వరరావు, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, కిశోర్‌కుమార్, మహిళా ఎస్సై వీణారెడ్డి, గ్రామసర్పంచ్ ఎం. నిరంజన్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి కె. స్వరూప



కార్యక్రమంలో పాల్గొన్న కోర్టు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు

## డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు మిత్ర ఫౌండేషన్ చేయూత...

**కల్వకుర్తి, నవంబర్22, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభి వృద్ధి కొరకు మిత్ర ఫౌండేషన్ తమ వంతు చేయూత నందించింది. డిసెంబర్ నెలలో ఎన్ఎసీ పరిశీలన సందర్భంగా మిత్ర ఫౌం డేషన్ తరుపున 5 సిమెంట్ బెంచీలను బ హుకరించి నట్లు మిత్ర ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ముందుకొచ్చిన మిత్ర ఫౌండేషన్ సభ్యులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.



సిమెంట్ బెంచీలు బహుకరిస్తున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు

## దివ్యాంగుల కోసం జిల్లా కేంద్రంలో ప్రత్యేక శిబిరం

### మండల విద్యాధికారి లక్ష్మణ్‌సింగ్

**కోయిల్‌కొండ,నవంబరు 22 ప్రభాతవార్త :** దివ్యాంగుల కోసం ఈనెల 24న జిల్లా కేం ద్రంలోని మెట్టుగడ్డలో గల భవిత కేంద్రంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని మండల విద్యాధికారి లక్ష్మణ్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.1 నుండ 18 సంవత్స రాల వయస్సు గల ది వ్యాంగులను ఈ శిబిరంలో పరీక్షించి అవసర మైన వారికి ఉచితంగా ఉపకరణాలు అందజే స్తారని ఎంఈఓ తెలిపారు. ఈ శిబిరానికి హాజ రయ్యే వారు ఆధార్ కార్డు, ఆహారభద్రత కార్డు, రేషన్‌కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం, సదరం సర్టిఫికెట్, వైకల్యం 40 శాతం కన్నా ఎక్కువగా ఉన్నవారు ప్రభుత్వ వైద్యుడి దగ్గర సర్టిఫికెట్ పొందిన దానిపై మండల విద్యాధికారి, లేదా ప్రధానోపాధ్యాయులచే ధృవీకరణ చేయించాలని ఆయన సూచించారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు రెండు ఫొటోలు, వైకల్యం,ఫొటోలో కనిపించేలా వెంట తేవాలన్నారు.శిబిరానికి వచ్చిన దివ్యాంగులు వారివెంట వచ్చిన సహాయకులకు ప్రయాణ ఛార్జీలు చెల్లించడం జరుగుతుందన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో గల దివ్యాంగులను శిబిరానికి వచ్చేలా కృషి చేయాలన్నారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు..

**కల్వకుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో గ్యార్మీ షరీఫ్ పండుగ వేడుకలను పట్టణ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్యార్మీ పండువ వేడుక కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై మహబూబ్ సుభాని దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ఫాతిహా కా ర్యక్రమంలో పాల్గొని దర్గాపై చాదర్ ఎక్కిం చారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలక తీతంగా ప్రతి ఒక్కరు పండుగలు నిర్వ హించుకోవాలన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సుం కిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి, నిర్వాహకులు సలామ్ బిన్ అమర్, మసూద్ బిన్ అబ్దుల్లా, జుబేర్, హసన్, అజర్, ముజ్జు, అచల్, గౌస్, రమిష్, ఇసా, ఖయ్యూమ్, ఐక్యత ఫౌండే షన్ సభ్యులు శ్రీపతిరాజు, గణేష్, హషన్, షఫీ, శేఖర్, శివకృష్ణ తదితరులు ఉన్నారు.


దర్గా వద్ద ప్రత్యేక ఫాతిహాలో పాల్గొన్న ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## శివస్వాములకు అన్నదాన కార్యక్రమం

**కల్వకుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త:** పవిత్రమైన కార్తీకమాసంలో శివ మాలలు ధరించిన శివ స్వాములు భక్తి శ్రద్ధలతో శివునికి పూజలు నిర్వహిస్తారు. కల్వకుర్తి పట్టణంలోని వెంక టేశ్వర దేవాలయంలో గురుస్వామి కార్వంగ ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో శివమాలలు ధరిం చిన శివస్వాములకు మండల దీక్ష కాలం నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిం న వైద్యులు శివరాంను శివస్వాములు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు రమేష్, రణవీర్, కృష్ణ, గోవ ర్ధన్‌రెడ్డి, నాగరాజు, కొండల్, రవి, అనిల్, గురుస్వాములు, స్వాములు తదితరులు ఉన్నారు.



వైద్యులు శివరాంను సన్మానిస్తున్న శివస్వాములు

## అధ్యయన వేదిక ఉదయ మిత్రకు డాక్టరేట్

**ఉప్పునుంతల,నవంబరు 22 ప్రభాతవార్త :** అధ్యయన వేదిక సీనియర్ సభ్యులు ఉదయమిత్రకు డాక్టరేట్ లభించినట్లు ఉమ్మడి జిల్లా పాలమూరు అధ్యయన వేదిక కో ఆర్డినేటర్ నారాయణ తెలిపారు. ఉదయమిత్ర కథలపై ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థి వాకిటి సోమశేఖర్, అదే విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పొందారని ఉదయమిత్ర రచనలు పరిశీలన అనే అంశంపై ఆచార్య జ్కర అప్పారావు పర్యవేక్షణలో పరిశోధన జరిగిందన్నారు. ఉదయమిత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లవాసి అని విద్యార్థి దశ నుంచి ప్రగతిశీల భావాలు అలవర్చుకున్న ఉదయమిత్ర కళాశాల అధ్యాపకులుగా కొనసాగుతూ కరువు వ్యతిరేక పోరాట కమిటి ఎపిటిఎఫ్, డిటిఎఫ్ సంఘాలలో పని చేస్తూ రచన వ్యాసాంగాన్ని, జీవితాలు, సమస్యలు వారి తరపున జరిగే పోరాటాలను, కవితా కథా వస్తువులుగా తీసుకుని అమ్మను జూడాలె, ఒడిపోలె పల్లె, ఆఖరి కుందేలు, పాఠసందమ్రై,కాలిబాట, దోసెడుపల్లీలు వంటి సుప్రసిద్ధ రచనలు చేశారని నాటకాలు రాశారని ఆయన పేర్కొన్నారు. విప్లవ రచయితగా తెలంగాణ తొలిదశ ఉద్యమ కారుల నుంచి మలిదశ ఉద్యమం వరకు ప్రస్తుత పరిస్థితుల్లో నల్లమల యురేనియం వ్యతిరేక పోరాటాలు, పాలమూరు నీటి ఉద్యమాలు, చిత్తనూరు విత్తనాల కంపెనీ, పరిణామాలు,ముంపు బాధిత కన్నీళ్లు, పోలేపల్లి స్టేజీ పరిణామాలు వంటి ప్రజా సమస్యలపై పాల్గొంటూ వారి కష్టాలకు అక్షరరూపం ఇస్తున్న రచయిత ఉదయమిత్ర అని ఆయన అభినందించారు.

## బాధిత కుటుంబాలకు ఐక్యత అండ

**వెల్దండ, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తాండకు చెందిన అనిత జీవనోపాధి కోసం కూలి పనికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అనితను గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గా యపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నది. ఐక్యత ఫౌం డేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేం దర్‌రెడ్డి తక్షణ వైద్య సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా ఫౌండేషన్ సభ్యులు అనితను ఆసుపత్రిలో పరామర్శిం చి ఆర్థిక సహాయం అందించారు.వెల్దండ మండల పరిధిలోని నగరగడ్డ తాండకు చెంది న రాత్లావత్ దేశ్య అనారోగ్యంతో బాధపడు తూ మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, పంతులనాయక్, లాలునాయక్, జయరాంనాయక్, సాల్యనాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

# ఆత్మగౌరవ ర్యాలీని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ

### మున్సిపల్ చైర్మన్ ఎడ్లనర్సింహగౌడ్

**ఉప్పునుంతల,నవంబరు 22 ప్రభాతవార్త :** అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన ర్యాలీని కాంగ్రెస్ పార్టీ వారు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అచ్చంపేట మున్సి పల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హగౌడ్ ఖండించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ అచ్చంపేట ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పిన గొప్ప మనసున్న నాయకుడు, ఆత్మగౌరవ బిడ్డ, అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి భారీర్యాలీతో స్వాగతం పలికారని స్వచ్ఛం దంగా ముందుకు వచ్చిన ప్రజానీకమని, డబ్బులు ఇచ్చి ప్రజలను తీసుకురావాల్సి న అవసరం టిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. తమ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సరిపోద న్నారు. అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంతో ఆత్మగౌరవ తెలంగాణ బిడ్డ, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పట్టణానికి వస్తు న్నారని ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలివ చ్చి స్వాగతం పలకడం, ఆదరణచూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీవారు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విలేఖరుల సమావేశంలో మున్సి పల్ చైర్మన్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి మేడమోని పర్వతాలు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్, నాయకులు అమినొద్దిన్, కుంభం నవీన్‌గౌడ్, తిరుపతియాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, హుసేన్, నిజాం పాషా, ఖలీల్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

## నార్లోనికుంటలో వైభవంగా సామూహిక గీతావహనం..

**- కొనసాగుతున్న శివాంజనేయస్వామి ఉత్సవాలు - 24 తెల్లవారుజామున రథోత్సవం**

**దేవరకద్ర, నవంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం సామూహిక గీతావహనం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే స్వాముల ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహించారు. నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్స వాలలో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల 21 నుండి దేవస్థానంలో ఉత్స వాలు జరుగుతున్నాయి.న్నట్లు నిర్వహకులు తెలిపారు. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని వారు కోరారు.అలాగే అఖండదీపారాధన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం,తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని వెండి ఆభరణాలు,రకరకాల పూలతో అలంకరించారు.

**కొనసాగుతున్న గీతాజ్ఞాన యజ్ఞం**

నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్స వాలలో భాగంగా దేవస్థానంలో వేదపండితుల అధ్వర్యంలో శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్ని కూడ సాంప్రదాయరీతిలో నిర్వహిస్తున్నారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్ ఆత్మభోధ పీఠం సదానంద యోగీశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అఖండభజన కార్యక్రమాన్ని కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్స వాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


నార్లోనికుంటలో పూజలు చేస్తున్న భక్తులు


దేవస్థానంలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

## మండలస్థాయిలో నిర్వహించిన చెక్‌ముఖి టాలెంట్ టెస్టు పోటీలు

**కోయిల్‌కొండ,నవంబరు 22 ప్రభాతవార్త :** చెక్‌ముచ సైన్స్ సంబరాలు 2022 జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్‌ముచ టాలెంట్ టెస్టుమండలస్థాయి పోటీలను మంగళవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నిర్వహించారు. ఈనెల 18న పాఠశాల స్థాయిలో ఎంపికైన పాఠశాలల విద్యార్థులు, మండల స్థాయిలో నిర్వహించే చెక్‌ముచ టాలెంట్ టెస్టు పోటీలకు అవకాశం కల్పించారు. మండలస్థాయిలో నిర్వహించిన పరీక్షలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. తెలుగు మీడియం నుంచి ఒకగ్రూప్, ఇంగ్లీష్ మీడి యం నుంచి ఒక గ్రూప్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయి నుంచి తెలుగు మీడియం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కాపూర్, ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి మండల కేంద్రమైన కోయిల్‌కొండ వీరభద్ర పాఠశాల జిల్లాస్థాయికి ఎంపికైంది. మండలం నుంచి ఎంపికైన రెండు పాఠశాలల వారు ఈ నెల 27న జిల్లా స్థాయిలో నిర్వహించే చెక్‌ముచ పోటీలకు హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన రెండు పాఠశాలలను చెక్‌ముచ టాలెంట్ టెస్టు నిర్వహించే జనవిజ్ఞాన వేదిక మండల కమిటి నాయకులు మొగు లయ్య, రవిబాబులను జిల్లా కమిటి నాయకులు కురుమూర్తి అభినందించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కోయిల్‌కొండ జీహెచ్ఎం వెంకట్‌జీ,జడ్పీహెచ్ఎస్ గార్లపాడు జీహెచ్ఎం మదన్‌మోహన్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:ఎస్ఐ శ్రీనివాస్

**వెల్దండ, నవంబర్ 22, ప్రభాతవార్త:** సమాజంలో నూతన ఒరవడిలో చేపడుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొ న్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ విద్యాలయంలో పాఠశాల ప్రిన్సి పాల్ పుష్పలతతో కలిసి ఎస్ఐ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మనుషులు అత్యాశ, అమాయకత్వం వల్లే చాలా వరకు సైబర్ నేరస్థుల చేతుల్లో మోసపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో నేరాలు కళ్లముందే జరిగేవని, ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీ ప్రకారం మనిషి కనిపించకుండా మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి మోసాలను గ్రహించి మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల్లో ప్రధానంగా ఆర్థిక, లావాదేవీల్లో ఎక్కువగా జరుగుతున్నాయని, బ్యాంక్, ఎటీఎం, ఇతర ఆన లైన్ షాపింగ్ యాప్స్ అంశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు ఏర్పర్చుకోవద్దని, అపరిచిత వ్యక్తులు ఉద్యోగాలు ఇస్తామని చెబితే డబ్బులు ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ వాలంటీర్లు గ్రామాల్లోని యువతకు, నిరుద్యోగులకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరుగుతున్న మోసాలను, ఇతర అసాంఘీక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు స్థానిక పీఎస్‌లకు సమాచారమివ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విషయాన్ని వ్యాప్తి చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిరాధార వార్తలను ప్రచారం చేస్తే దానిపై శిక్ష పడే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్

## భూ నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతి...

**వెల్దండ, నవంబర్ 22, ప్రభాతవార్త:** కేఎల్ఐ డీ-82 కాల్వల నిర్మాణంలో భాగం గా భూములు కోల్పోయిన రైతులకు నేటికి నష్ట పరిహారాన్ని ప్రభుత్వం చెల్లిం చలేదని బాధిత రైతులు మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మొర పెట్టుకున్నారు. మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కేఎల్ఐ లో భూములు కోల్పోయామని, నేటికి ప్రభుత్వం అందిస్తామన్న నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి కోసం రైతులు సాగు చేసుకునే భూములను ఇవ్వడం అభినందనీయమని, ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారంలో జాప్యం జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు సురేందర్‌రెడ్డి, రాములు, రాజశేఖర్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న బాధిత రైతులు

## జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ విజయవంతం చేయండి..

### నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 22 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు కోరారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కెజిబివిల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సీఈఆర్‌టి హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్, మ్యాథమెటిక్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి అత్యధిక ప్రదర్శనలతో విద్యార్థులు పాల్గొనేలా చూడాలని సూచించారు. కరోనా కారణంగా రెండేళ్లుగా ఆన్‌లైన్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించామని, ఈ సారి ప్రత్యక్షంగా నిర్వహించనున్న సైన్స్, గణిత ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు. 2022,23 విద్యా సంవత్సరానికి ఏడు అంశాల్లో భాగంగా సమాచార, ప్రసార సాంకేతికతలో పురోగతి, పర్యావరణ అనుకూల పదార్థాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా ఆవిష్కరణ, మానవ తప్పిదాల వల్ల పర్యావరణంపై కలిగే అనర్థాలు నివారణ, ప్రస్తుత ఆవిష్కరణతో చారిత్రక అభివృద్ధి, మనకోసం గణితం అంశాలకు అనుగుణంగా ప్రదర్శనలు రూపొందించేలా ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఆరో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. సైన్స్ ఫెయిర్‌లో భాగంగా సైంటిఫిక్ ఇన్నోవేషన్ ఫర్ సస్టెయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై సెమినార్ ఉంటుందన్నారు. సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గత సంవత్సరం ఇన్స్పైర్‌కు ఎంపికైన 70 ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాసైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సి పల్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,నవంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 837 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2209 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1709 ధర పలికింది. అలాగే 196 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1919 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1639 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## పుట్టపల్లిలో శివలింగానికి ఘనంగా రుద్రాభిషేకం

**దేవరక ద్ర,నవంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో సోమవారం రాత్రి కార్తీకమాసం ముగింపుసందర్భం గా శివలింగా నికి ఘనంగా రుద్రాభి షేకం పూజా కార్య క్రమాన్ని నిర్వమిం చారు. స్థానిక శివా లయంలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా 25 రకాల పండ్లతో స హస్ర బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈలాగే లింగాష్టక పూజతో పాటు కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు పెనిమిళ్లలో పోడు భూములపై గ్రామసభ

**ఉప్పునుంతల,నవంబరు 22 ప్రభాతవార్త :** మండలంలోని పెనిమిళ్ల గ్రామంలో నేడు బుధవారం ఉదయం 9 గం.లకు అటవిశాఖ వారి ఆధ్వర్యంలో పోడు భూములపై గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎంపిడి ఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ గ్రామసభకు అటవిశాఖ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నందున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎండిఓ లక్ష్మణ్‌రావు కోరారు.

## యాసంగి పంటలపై రైతులకు అవగాహన

**ఉప్పునుంతల,నవంబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల సెక్టార్ పరిధిలో గల రైతువేదికలో మం గళవారం రైతు లకు యాసంగి పం టలపై మండల వి స్తీర్ణాధికారిణి మం జుల అవగా హన కల్పించారు.రైతులు యాసంగిలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని, వేరుశనగ, మొక్కజొన్న, పెసర్లు, మినుములు,ఆముదం సాగు చేసుకుని అధిక దిగుబడి పొందాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఈకెవైసి చేయించుకోవాలని కోరారు.సమావేశంలో డిసిసిబి డైరెక్టర్,సింగిల్ విండో డైరెక్టర్ సత్తుభూపాల్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ కట్ట భూపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా పడిపూజ

**వెల్దండ,నవంబర్22,ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ అంజినాయక్ నివాసంలో మంగళవారం ఆంజనేయస్వామి పడిపూజ కార్యక్రమాన్ని స్వాములు, భక్తులు ఘనం గా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి సంబంధించిన భక్తి పాటలతో స్వాములు ఆ ప్రాంతాన్ని మారుమోగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు ఆంజనేయులు, రవి, శంకర్, శ్రీను, రాంచందర్, శ్రీనునాయక్, తారాసింగ్, సురేందర్, నరేష్, లక్ష్మిపతి, చిరంజీవి తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబాలకు ఆర్థిక సహాయం

**వెల్దండ,నవంబర్22,ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెంది న కడారి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్‌యాదవ్ మంగళవారం పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహ యాన్ని అందించి అండగా ఉంటానని భరోసానిచ్చారు. కార్యక్రమం లో నాయకులు యాదగిరి, బాలుయాదవ్, సాయియాదవ్, బుచ్చ య్య, ఈదన్నగౌడ్, భీమయ్య, గణపతిగౌడ్, రవి, జంగయ్య, బాల య్యతో పాటు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ భూమిని పరిశీలించిన తహసీల్దార్

**వెల్దండ,నవంబర్22,ప్రభాతవార్త:** వెల్దండమండల పరిధిలోని కర్రెవానిపల్లి గ్రామ శివారు సర్వే నెం.13 లో ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి అక్ర మంగా ఆక్రమించుకొని కంటోనివల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలకు వెళ్లే బాట గుండ వెళ్లకుండా అడ్డుకోవడంతో బాధిత రైతులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం తహసీల్దార్ చంద్రశేఖర్ అట్టి ప్రభుత్వ భూమిని పరిశీలించి రైతులు తమ పొలాలకు వెళ్లకుండా అడ్డుకున్న వ్యక్తిని పోలీసుల సహకారంతో తహసీల్దార్ మందలించారు. రైతులను అడ్డుకుంటే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది బాల్‌శంకర్‌రెడ్డి, భాస్కర్‌తో పాటు రైతులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

◆ఎస్ఐ రాములు

**మక్తల్,నవంబరు 22 ప్రభాతవార్త:** ఉట్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ అధికంగా సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, ట్రాఫిక్ రూల్స్, చదువుపై శ్రద్ధ మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి బాగా చదవాలని ప్రతి ఒక్కరు ఒక గోల్ ఏర్పాటు చేసుకుని దానికనుగుణంగా బాగా చదివ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫేస్‌బుక్, వాట్సాప్‌లో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయరాదని,ఓటిపిలను ఎవరికి చెప్పరాదని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కారాదని, ఆన్‌లైన్‌లో తక్కువ ధరకే వస్తువులు దొరుకుతున్నాయని తీసుకుని మోసపోవద్దని తెలిపారు. సైబర్ నేరాల గురించి తమతమ ఇళ్లలో ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.ఒకవేళ సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి లేదా డయల్ 100కి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే కాలేజీలలో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు విద్యార్థులు దూరంగా ఉండాలని వీటివల్ల జీవితాలే నాశనం అయ్యే అవకాశం ఉన్నందున చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని తెలిపారు. విద్యా ర్థులు బండ్లపైన త్రిబుల్ రైడింగ్ వెళ్లరాదని ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని,రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాములు

# మల్దకల్ తిమ్మప్ప ఆలయంలో విశేష పూజలు

**మల్దకల్,నవంబరు 22 ప్రభాతవార్త:** హరిహర క్షేత్రంగా విలసిల్లుతున్న అపర తిరుపతి శ్రీస్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం కర్ణాటకకు చెందిన సద్గురు దత్త ట్రస్టు నిర్వాహకులు ఆధ్యాత్మిక గురువు చంద్రశేఖర్‌రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు వాల్మీకి పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. కర్నూలు పట్టణంలోని సద్గురు దత్త ట్రస్టు ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌రెడ్డి పలు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు.అలాగే పేదవాడి నుండి ధనవంతుడి వరకు ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికలో ఉచితంగా దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేస్తూ సామాజికసేవలో ముందున్నారు. ఇంతేకాక వృద్ధాశ్రమం అనాధాశ్రమాలు నిర్మించి త్వరలో ప్రారంభించనున్నారు. వీరు మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించాలనే స్వామివారి కృపతో మంగళవారం తిమ్మప్ప స్వామిని దర్శనం చేసుకున్నారని దేవాలయ చైర్మన్ తెలిపారు.అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి భక్తులకు ఆధ్యాత్మికతపై ప్రవచనాలు వినిపించారు.ఈ సందర్బంగా చంద్రశేఖర్‌రెడ్డి, ప్రహ్లాదరావుని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలోచంద్రశేఖర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డిశిష్యులు పాల్గొన్నారు.



ఈఓను సన్మానిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

**మహ్మదాబాద్,నవంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, నియామకాలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్‌రెడ్డి డిమాండ్ చేవారు. మంగళవారం టిఎస్ యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్‌రెడ్డి మహ్మదాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాన్ని మండలంలోని ఉన్నత పాఠశాలలను సందర్శించి మార్చిలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు.సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నదని, 17 ఏళ్లుగా పర్యవేక్షణ అధికారులు, ఏడేళ్లుగా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు లేక నాలుగేళ్లుగా బదిలీలు లేక పాఠశాలలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎన్. వెంకటేష్ జిల్లా అధ్యక్షులు,రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతమ్మ, వేణుగోపాల్‌వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాస్,గండీడ్ మండలఅధ్యక్షులు ఎస్.వెంకటయ్య,మహ్మదాబాద్‌మండలఅధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి

## జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు

**నారాయణపేట,నవంబరు 22 ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించారు. నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల నుండి దివ్యాంగులు విచ్చేసి ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈజిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో రన్నింగ్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, చెస్ పోటీలలో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో మొదటి స్థానాలను సాధించిన వారిని ఇక్కడి నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు హైద్రాబాద్ పంపడం జరుగుతుంది. కార్యక్రమంలో సిడిపిఓ జయ,ఎసిడిపిఓ వెంకటమ్మ, రాష్ట్ర అబ్జర్వర్‌గా పి.ఆంజనేయులు, డిసిపిఓ కుసుమలత, విద్యాశాఖ సూపరింటెండెంట్ నరసింహులు, ఎస్ఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అశోక్‌కుమార్, క్షేత్రస్థాయి అధికారి సాయి, ఎల్‌సిపిఓ కవిత, డివైఎస్ఓ ఆఫీస్ ఇంఛార్జి సాయినాథ్, పిఈటీలు ఆంజనేయులు, అనంతసేన, రత్నయ్య,పారిజాత,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి రూరల్,నవంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల ఐక్యవేదిక వనపర్తి మండల కన్వీనర్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల ఐక్యవేదిక వనపర్తి మండల కన్వీనర్ కమిటి ఆధ్వర్యంలో వనపర్తి మండల తహసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వనపర్తి మండలంలో నిర్మాణమైన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదవారికి తక్షణమే కేటాయింపులు చేయాలని, ఇంటిస్థలాల కోసం పట్టా సర్టిఫికెట్లు పొందిన పేదలకు ఇంటి స్థలాలు చూపించాలని, ఇంటి జాగాలు లేని పేదలకు ఇంటి జాగాలు చూపించి పట్టా ఇవ్వాలని గుడిసెలు వేసుకున్న నివాసం ఉన్న పేదలకు పట్టా సర్టిఫికెట్ ఇచ్చి ఇంటినిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుంచి నేటి వరకు సొంతంగా ఇండ్ల నిర్మాణం చేసుకున్న పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వనపర్తి మండలంలో కాసింనగర్ దత్తాయపల్లి, దత్తాయిపల్లి తండా, అంజనగిరి తదితర గ్రామాల్లోతండాలలో సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాస్‌బుక్కులు ఇచ్చి పేద రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వనపర్తి మండల తహసిల్దార్ రాజేందర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మేకల ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వనపర్తి గోపాలకృష్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్,సూర్యనాయక్, హనుమంతు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీమణి



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సతీమణి, వారి మిత్రులు

**ఇటిక్యాల,నవంబరు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ సతీమణి మహాలక్ష్మి, ఆమె స్నేహితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ జోగులరవి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్యామ్, వెంకటేశ్వర్లు, నరసింహ, పరశురాముడు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుపై రైతులకు అవగాహన


**కొత్తకోట,నవంబరు 22 ప్రభాతవార్త:** వేసవిలో కూరగాయల సాగుపై రైతులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్ పలు సూచనలు చేశారు. మంగళవారం మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఉద్యానవన కళాశాల మోజర్ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని వివిధ రకాల కూరగాయల పెంపకం, తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడిపై వివరించారు. కూరగాయల సాగు చేపడితే అధిక లాభం పొందవచ్చని రైతులకు సూచించారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రాథమిక పాఠశాలలో పోషకాహార లోపాల గురించి వివరించి విద్యార్థులకు పండ్లు,పాలు, పోషక పదార్థాలనుఅందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ రామకృష్ణారెడ్డి, డా.శ్రీనివాస్‌లు, హెచ్ఎం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పలువురు నివాళులు

**కొత్తకోట,నవంబరు 22 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో దివ్యాంగుడు దేవరాజు, ఎండి నజీర్ అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి మృతి చెందారు. అలాగే సంద శ్రీనివాసులు గుండెపోటుతో మృతిచెందగా మంగళవారం మృతుల పార్థివ దేహానికి జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జడ్పీటిసి విశ్వేశ్వర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరాజు కుటుంబానికి జెన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు రూ. 2500లు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జెఎం మిసేక్ రూ. 2000లు ఆ వార్డు కౌన్సిలర్ సంధ్య రవిందర్‌రెడ్డి రూ. 3000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, రామ్మోహన్‌రెడ్డి, ఖాజామైనొద్దీన్, తిరుపతయ్య,సుభాష్,సాజదలీ,వినోద్‌సాగర్, కార్తీక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ముస్తాబైన శ్రీఉమామహేశ్వరాలయం

- నేడు ముక్కంటికి 33333 దీపార్చన
- హాజరు కానున్న పీఠాధిపతి, ధర్మ ప్రచారక్



కార్తీక దీపోత్సవానికి ముస్తాబైన శ్రీఉమామహేశ్వరాలయం

**నారాయణపేట,నవంబరు 22 ప్రభాతవార్త:** కార్తీక అమావాస్య సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో ఈనెల 24న అమావాస్య సందర్భంగా ఈనెల 24న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 దీపార్చన కార్యక్రమం జరగనుంది. కార్తీక దీపోత్సవం కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ కమిటి సభ్యులు కార్తీకదీపం సందర్భంగా గత 30 రోజులుగా ప్రతిరోజు సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం వేడుకలు వైభవంగా ముక్కంటికి 33333 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్తీక అమావాస్య దీపోత్సవాన్ని పురస్కరించుకుని 23న బుధవారం తెల్లవారుజామున 4 గం.లకు స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సిద్దిరామయ్యస్వామి, ఆలయ కమిటి సభ్యులు అక్కల సత్య నారాయణ, సివి ఆంజనేయులు, బి.ఆంజనేయులు, సూర్య,బి.శ్రీనివాసులు, పోలేపల్లి అనంతకుమార్, చిన్నకృష్ణయ్య తెలిపారు. సాయంత్రం 6 గం.లకు ఆలయం వద్ద నిర్వహించనున్న కార్తీక దీపోత్సవం వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపం వెలిగించి ఉమామహేశ్వరుల కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్తీకదీపం కార్యక్రమానికి పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం నేరడుగొం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పంచమ సిద్దలింగ మహాస్వామి ముఖ్య అతిథిగా హాజరై ముక్కంటికి 33333 దీపార్చన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వారు తెలిపారు. అదేవిధంగా ధర్మప్రచారక్ శ్రీశైలం ముఖ్య వక్తగా పాల్గొని ధార్మిక ప్రవచనం చేస్తారని వారు తెలిపారు. ముక్కంటికి 33333 దీపార్చన వేడుకల్లో భక్తులుపెద్ద ఎత్తున పాల్గొని కార్తీక దీపోత్సవాన్ని వెలిగించి విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని వారు కోరారు.

## ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అసత్య ఆరోపణలు చేసినా..

## ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటిసి, మండల పార్టీ అధ్యక్షులు

**లింగాల,నవంబరు 22 ప్రభాతవార్త:** అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుపై అసత్య ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుధీర్‌గౌడ్, జిల్లా నాయకుడు కెటి తిరుపతయ్య అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని వారు విమర్శించారు. ఆదివారం జరిగిన ఎమ్మెల్యే స్వాగత బైక్‌ర్యాలిని చూసి కాంగ్రెస్ నేతల కళ్లు మండుతున్నారని, అందుకోసమే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అచ్చంపేట అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే గువ్వల ఆరాటమని, ఎమ్మెల్యేపై ఎన్ని అసత్యపు ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో 2500వేల కోట్లతో ఉమామహేశ్వర చెన్నకేశవ ప్రాజెక్టు పూర్తి చేయించి రైతాంగానికి సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ హనుమంత్‌రెడ్డి,వైస్ చైర్మన్ వెంకటగిరి,సింగిల్ విండోడైరెక్టర్ శంకర్‌నాయక్, టిఆర్ఎస్ పార్టీ యూత్‌మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్, పోలశ్రీను, అగ్గిఆంజనేయులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన చండీహోమం

**కొత్తకోట,నవంబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న శ్రీ దత్తకోటి లింగేశ్వరాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సామూహిక చండీ హోమాలను వైభవంగా నిర్వహించారు. పరవ పవిత్రమైన కార్తీక మాసంలో మాసశివరాత్రి రోజున చండీహోమం చేయడం విశేషం. ఈ సందర్భంగా వీరశైవ మహేశ్వర అర్చకులు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ కార్తీక మాసం శివునికి పవిత్రమైందని, అత్యంత ప్రీతిపదమన్నారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవిందర్‌నాథ్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీష్, అనిల్, ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత సరితా రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

**ఖిల్లాఘనపురం,నవంబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెక్‌ముఖి పోటీలను మంగళవారం నిర్వహించారు. చెక్‌ముకి పోటీల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఎంఈఓ ఉషారాణి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ కనబరిస్తేనే ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు చెకుముకి పోటీల్లో పాల్గొన్నారని అన్నారు. తెలుగు మీడియం విభాగంలో అప్పారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం పొందారని అన్నారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని అభినందించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మౌనిక,నందిని, శివాంజనేయులు తదితర విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ ఉషారాణి

# సహకార వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి

◆ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు ◆ డిసిసిబి డైరెక్టర్‌గా ఏకగ్రీవ ఎన్నిక



విలేఖరులతో మాట్లాడుతున్న డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు

**ఉప్పునుంతల,నవంబరు 22 ప్రభాతవార్త:** అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు కృషితో, నాబార్డు వారి సహకారంతో సహకార వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇద్దరు డైరెక్టర్లకు గాను అచ్చంపేట నియోజకవర్గం నుంచి ఉప్పునుంతల సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావును వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీని వాస్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, డిసిసిబి చైర్మన్ నిజాం పాషా, పాలక మండలి సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగిందని, తన సతీమణి రాధికారావు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదులుకుని ప్రజాసేవ చేయడానికి 2013లో మర్రిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో మెజార్టీ వచ్చిందని పేర్కొన్నారు. 2014లో మర్రిపల్లి ఎంపిటిసిగా ఎన్నికై ప్రజాసేవ అందిస్తూ 2020లో జరిగిన ఎన్నికల్లో ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. గతంలో తన తండ్రి రఘుపతిరావు, సోదరుడు జైపాల్‌రావులు సింగిల్‌విండో డైరెక్టర్లుగా ఎన్నికయ్యారని ప్రజాసేవే తన లక్ష్యంతో పని చేస్తుండడంతో జిల్లాస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించారని ఆయన అన్నారు. సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైన తక్కువ కాలంలోనే దక్షిణ భారతదేశం పరిధిలో నిర్వహించిన నాబార్డు వారు ఏర్పాటు చేసిన సెమినార్‌లో పాల్గొని సహకార వ్యవస్థ బలోపేతం,రైతులకు అందిస్తున్న సేవల పట్ల పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రత్యక్షంగా ఎమ్మెల్యే కృషితోనే స్థానిక బ్యాంక్ సీఈఓ,సిబ్బంది, పాలక మండలి సంఘ సభ్యుల సహకారంతో రాష్ట్రంలోనే ఉప్పునుంతల సహకార బ్యాంకుకు మంచి గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు. సింగిల్‌విండో చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నాబార్డు వారి సహకారంతో 3 కోట్ల 50 లక్షల వ్యయంతో 5 గోదాములు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండు గోదాముల నిర్మాణం పూర్తికాగా ఒకటి నిర్మాణ దశలో ఉండగా, మరో రెండు గోదాములు నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. సహకార బ్యాంకు ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు మంజూరు చేయడం జరిగిందని, ఆ కంపెనీ రద్దు చేసి వేరే కంపెనీ సహకారంతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉత్తమ సీఈఓగా రవిందర్‌రావు ఎంపిక కావడం జరిగిందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన సిబ్బంది ట్రైనింగ్‌లో మొదటి బహుమతి ఉప్పునుంతల సహకార బ్యాంకు కైవసం చేసుకుందన్నారు. మండలంలోని వెల్టూరు గ్రామంలో త్వరలోనే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బ్రాంచ్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న సింగిల్ విండో కార్యాలయంలో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో సింగిల్‌విండో కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**డిసిసిబి డైరెక్టర్‌ను సన్మానించిన బ్యాంకు సిబ్బంది :** స్థానిక సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సత్తుభూపాల్‌రావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సీఈఓ రవిందర్‌రావు, బ్యాంకు సిబ్బంది,పాలక మండలి ఘనంగా సన్మానించింది. విలేఖరుల సమావేశంలో చైర్మన్‌తో పాటు సంఘ సీఈఓ రవిందర్‌రావు, సిబ్బంది మల్లయ్యగౌడ్, శంకర్, శేఖర్‌రెడ్డి, వెంకటరమణ, రజిత, శోభ, విండో డైరెక్టర్‌లు నారాయణరెడ్డి, ఆలూరి శ్రీను తదితరులు ఉన్నారు.



డిసిసిబి డైరెక్టర్‌ను సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది

## వివాదంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే!

● నేనే రాకముందే పాఠశాలను ఎలా ప్రారంభిస్తారని ఆగ్రహం

● అధికారి గల్లాపట్టి దుర్భాషలాడిన ఎమ్మెల్యే సంఘటనపై సర్వత్రా విమర్శలు

**గద్వాల,నవంబరు 22 ప్రభాతవార్త:** గద్వాల టిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చిక్కుల్లో పడ్డారు. ఓ అధికారి గల్లా పట్టి దుర్భాషలాడారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలె గురుకుల పాఠశాల తాత్కాలిక భవన ప్రారంభోత్సవాన్ని సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిదులను ఆహ్వానించారు. కార్యక్రమానికి ముందుగా సరితా తిరుపతయ్య హాజరయ్యారు. ముందుగా అధికారులు గేటు వద్ద రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించాలని ఆమెను అధికారులు కోరారు. ఎమ్మెల్యే వచ్చిన తర్వాతే ప్రారంభిద్దామని ఆమె చెప్పినా ఆయన వచ్చే సరికి లేట్ అవుతుంది. మీరు ప్రారంభించండని అధికారులు చెప్పారు. దీంతో సరిత రిబ్బన్ కట్‌చేశారు. కొంత సేపటికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గురుకుల పాఠశాల వద్దకు వచ్చారు. గేట్ వద్ద రిబ్బన్ కట్‌చేసి ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.నేను రాకముందే ఎలా ప్రారంభిస్తారని అధికారులను ప్రశ్నించారు.జడ్పీ ఛైర్‌పర్సన్ క్షమాపణ కోరారు. ఈ క్రమంలో గురుకుల పాఠశాలల రీజినల్ కో ఆర్డినేటర్ వెంగల్‌రెడ్డి కల్పించుకుని ఏదో చెప్పడంతో ఎమ్మెల్యే మరింత ఆగ్రహానికి గురయ్యారు. ఆ అధికారి గల్లా పట్టుకున్నారు. అంతటితో ఆగకుండా దుర్భాషలాడారు. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా అధికార పార్టీ నేతలు ఎంత ప్రయత్నాలు చేసినప్పటికి బహిర్గతం కావడంతో ఎమ్మెల్యే తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై కృష్ణ మోహన్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఈఘటన అనుకోకుండా జరిగిందని చెప్పారు. వెంగల్‌రెడ్డి తనను ఎమ్మెల్యేనని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అడగడానికి అతడి వద్దకు వెళ్లానని తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

● సిసి కెమెరాలతో నేరాలకు చెక్: ఎస్ఐ వెంకటేష్‌గౌడ్



**ఖిల్లాఘనపురం,నవంబరు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లమాయపల్లి గ్రామంలో ప్రజలకు మంగళ వారం ఎస్ఐ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై సిసి కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు తెలపవద్దని అన్నారు. నిమిషాల్లో బ్యాంకుల ఖాత లోని సైబర్ నేరగాళ్లు డబ్బులు మాయం చేస్తారని తెలిపారు. సైబర్ నేరాలు కొత్త పోకడలను సంతరించు కుంటున్నందున ప్రజలు అప్రమత్తమై 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్ జరిగినట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. బంపర్ డ్రాలలో బహుమతులు గెలుచుకున్నరని మాయ మాటలు చెప్పి మీ సొమ్మును కాజేస్తారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఆవశ్యకత ఉందని తెలిపారు. ఒక్క సిసి కెమెరా 1000 మంది పోలీసుల దేగకన్నుతో సమానమని అన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి దాతలు సహకరించాలని అన్నారు. సిసి కెమె రాలతో క్షణాల్లో నేరాలను గుర్తించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**కొత్తకోట,నవంబరు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాటవెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎస్పీ అపూర్వరావు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఆ గ్రామ మాజీసర్పంచ్ ఎండి బాబు స్మారకార్థం తనకుమారుడు ఎండి బషీర్ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇలా నోటు పుస్తకాలతో పాటు పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తే విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానానికి ఎదుగు తారన్నారు.కార్యక్రమంలో ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఎద్దుల లావణ్య నగేష్, వెంకటయ్య, కృష్ణయ్య నాయకుడు, నెహ్రూ, రాములు తదితరులు పాల్గొన్నారు.




## తపాలా బీమాతో..

# ధీమాగా..!

### రూ.399 కే..రూ.10లక్షల ప్రమాద బీమా?

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 22 ప్రభాతవార్త:** దేశంలో కరోనా మహమ్మారి తరువాత ప్రజలు తమ ప్రమాద భీమా కోసం కొత్త ఎంపికల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు కుటుంబంలోని ప్రతి సభ్యు నికి ప్రమాద భీమా ఉండడం చాలా ముఖ్యం. ఇండియా పోస్టాఫీస్ ఇందుకోసం ఒక మంచి ప్లాన్‌తో ముందుకు వచ్చింది. ఆ పథకం గురించి వార్త ప్రత్యేక కథనం..

సంవత్సరానికి రూ.299, రూ.399 ప్రీమియంతో రూ.10లక్షల భీమా పొందవచ్చు

వివరాలు ఇలా...

రూ.399 ప్లాన్

పోస్ట్ టాక్స్ ప్రీమియం రూ.399

పాలసీదారు మరణిస్తే రూ.10లక్షలు

శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.10లక్షలు

పాక్షిక వైకల్యం రూ.10లక్షలు

వైద్య ఖర్చులకు రూ.60వేలలో

ప్రమాదవశాత్తు వైద్య ఖర్చు రూ.30వేల లోపు

విద్యా ప్రయోజనాలు 10% లేదా రూ.1లక్ష

ఆసుపత్రిలో రోజూవారీ నగదు పది రోజుల వరకు రోజుకు రూ.1వేయి



ప్రత్యేక సమావేశం ద్వారా తపాలా బీమాను చేయిస్తున్న మదనాపురం సర్పంచ్ రామ్‌నారాయణ (ఫైల్)

కుటుంబ రవాణా ప్రయోజం రూ.25వేలు లేదా అసలు ఏదీ తక్కువ అయితే అది

***18–65ఏళ్ల మధ్య వయసున్న వారంతా అర్హులు సద్వినియోగం చేసుకోవాలి:*** 18 నుండి 65ఏళ్ల మధ్య వయసు ఉన్న వారంతా అర్హత కలిగిన వారే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే చైత న్యం కలిగిన విద్యావంతులైన సర్పంచులు ఆయా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తు గ్రామస్థ లకు భీమా పాలసీలు చేయిస్తున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో అందరికి ప్రమాద భీమా అవసరమేనని అవగా హన కల్పిస్తున్నారు. వినియోగదారుల సేవల్లో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు టాటా ఎఐజీ ద్వారా తపాలాశాఖ ప్రమాద భీమాకు గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరిట కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. అతి తక్కువ వార్షిక ప్రీమియంతో అత్యధిక ప్రయోజనాలు ఇందులో ఉన్నాయి. ఈ పథకంలో చేరాలని అనుకునే వారు సమీప పోస్టాఫీస్ లో సంప్రదించాలి. పోస్ట్‌మెన్ కి ఫోన్ చేస్తే వారు ఇంటికి వచ్చి సేవలు అందిస్తారు. ఇలాంటి మంచి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందే.

**చికిత్స కోసం డబ్బు:** భీమా పాలసీలో మీకు ఖర్చుల కోసం రూ.60వేలు, ప్రమాదవశాత్తు గాయమైతే రూ.30వేలు ఇస్తారు. మరోవైపు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.10లక్షలు పరిహారంగా అందజేస్తారు. వారిపై ఆధారపడిన ఇద్దరు పిల్లల చదువల కోసం రూ.1లక్ష అందిస్తుంది. దీంతో పాటు రవాణా ఖర్చు కూడా చెల్లిస్తుంది.

**రూ.299 పాలసీ:** రూ.299 ప్రమాద రక్షణ పథకం కింద పాలసీ తీసుకున్న. రూ.399 ప్రమాద రక్షణ పథకంలో ఇస్తున్న అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి కానీ ఈ రెండు పథకాల మధ్య ఒకే ఒక తేడా ఏమిటంటే రూ.299 ప్రమాదరక్షణ పథకంలో మరణించిన వారిపై ఆధార పడిన వారి పిల్లల చదువుకు సహాయం మొత్తం అందుబాటులో ఉండదు.

# ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

● ఆర్యవైశ్యుల ఉన్నతికి ప్రభుత్వ ఎనలేని కృషి : ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఉన్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ప్రభు త్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బంధం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజనాలు, ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు, ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలోకూడా పేద వారుఉన్నారని, వారిని అభివృద్ధి పర్చేందు కు ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించి ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు వేస్తామన్నారు. తెలం గాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులు సేవాభావంతో ప్రతి సందర్భంలో ముందడుగు వేసి ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉండి మానవ సేవే... మాధవ సేవ అనే విధంగా కార్యక్రమాల్లో పాల్గొని తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అనంతరం మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణలు మాట్లాడుతూ వైశ్య జాతికి అండగా నిలబడాలన్నదే తమ లక్ష్యమని, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆర్యవైశ్యుల ఐక్యతను చాటి చెబుతామన్నారు. ఆర్యవైశ్యులందరు సంఘటితంగా తమ హక్కుల సాధనకు సహకార మందించాలన్నారు. ప్రభుత్వం ఎన్నో కులాల ప్రజలను అభివృద్ధి పర్చేందుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని, కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలతో ఎంతో మంది అభివృద్ధి చెందుతున్నారని, ఆర్యవైశ్యులు మాత్రం తమ సొంత పనులు చేసుకొని అభివృద్ధి దిశగా కొట్టుమిట్టాడుతూ ముందుకు సాగుతున్నారని,



మిడిదొడ్డి శ్యాంసుందర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అలాంటి ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామ న్నారు. సమాజంలో ఎక్కడైన దైవ కార్యక్రమాలు, సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుండి కార్యక్రమా లను నిర్వహించి తమ వంతు సేవాభావాన్ని ప్రదర్శించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజిక సేవతో రాజకీయంగా అభివృద్ధి చెంది ఉన్నత పదవులను అవరోధిం చేందుకు కలిసి కట్టుగా ఏకతాటిపైకి రావాలని వారుపిలుపునిచ్చారు. గతంలో కొందరు రాజకీయంగా కొన్ని పదవుల వరకే సరిపెట్టుకున్నారని, ఇక ముందు ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుకు సాగే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నామని వారు సూచించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు, ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలతో పాటు పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో మాజీ అధ్యక్షులు విసనకర్రల చంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, పీఆర్ఓ మిర్యాల రాజయ్య, వెల్దండ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు పూరి వెంకటేశ్వర్లు, మహేశ్వర దేవస్తాన చైర్మన్ కందూరు సుధాకర్, జూలూరి సత్యనారాయణ, సంబు వెంకటరమణ, నరేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ అధ్యక్షురాలు పాపిశెట్టి సౌజన్య నర సింహ, జిల్లా మహిళా కార్య నిర్వహకకార్యదర్శి కలిమిచెర్ల స్రవంతి, వంగూరు మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, గుంత మౌనిక మల్లేష్, సంబు వెంకటరమణతో పాటు ఆయా మండలాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# 24న జిల్లాకు రానున్న రాష్ట్ర గవర్నర్

**మహబూబ్‌నగర్,నవంబరు 22 ప్రభాతవార్త:** ఈనెల 24న పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించ నున్న పాలమూరు విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ హాజరు కానున్నట్లు పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎల్.బి. లక్ష్మీకాంత్‌రెడ్డి రాథోడ్ తెలి పారు. మూడవ స్నాతకోత్సవ ఏర్పాట్లపై మంగళవారం ఆయన పాలమూరు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 24న మధ్యాహ్నం 3వ స్నాతకోత్సవం నిర్వ హించనున్నామని, ఈ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ తమిళిసై సౌందర్య రాజన్ అధ్యక్షత వహిస్తారని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బిజె రావు స్నాతకోత్సవ ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పిహెచ్‌డి చేసిన ఆరుగురికి పిహెచ్ డి పట్టాల ప్రధానంతో పాటు, 75 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, 2932 మంది పిజి, 30645 యుజి విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయం మొదటి స్నాత కోత్సవం 2014 నవంబర్ 29న జరిగిందని, ఈ సందర్భంగా 60 బంగారు పతకాలు, 7636 మందికి యుజి, పిజి డిగ్రీలు ప్రధానం చేయడం జరిగిందని, రెండవ స్నాతకోత్సవం 2019 మార్చి 6న నిర్వహిం చడం జరిగిందని, ఈ సందర్భంగా 115 బంగారు పతకాలతో పాటు, 14675 పిజి,యూజీ డిగ్రీలు ఇచ్చి నట్లు తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం 2008లో ప్రారంభించగా అత్యున్నత విద్యాప్రమాణాలతో ముందుకుతీసుకువెళ్తున్నామని,ముఖ్యంగా దశాబ్దకాలంలో విశ్వవిద్యాలయం విద్యారంగంలో మౌలిక సదుపాయాలు,అభివృద్ధి, సంస్థాగత నిర్మాణ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించిందని, పాల మూరు విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు మొదటి నాటికి మళ్లీ న్యాక్ గుర్తింపునకు సిద్ధమవుతున్నట్లు వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. విశ్వవిద్యాలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అభివృద్ధి పనులకు ప్రయ త్నాలు చేస్తున్నామని, బోధనతో పాటు, పరిశోధన సౌకర్యాల కల్పన, క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నా మని, ఇటీవలే కేంద్ర బృందం కూడా విశ్వవిద్యాలయంలో పర్యటించి వెళ్లిందని తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో 1800 మంది విద్యార్థులు ఉన్నారని, 18 డిపార్టుమెంట్‌లు పని చేస్తున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి బాలికల హాస్టల్‌కూడా ప్రారంభం కానున్నదని ఆయన వెల్లడించారు.అలాగే విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్,లా కళాశాలల ప్రారంభానికి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిం




మాట్లాడుతున్న పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎల్.బి. లక్ష్మీకాంత్‌రెడ్డి రాథోడ్

చడం జరిగిందని అంతేకాక ఫిజికల్ ఎడ్యుకేషన్‌ను కూడా ప్రతిపాదించామన్నారు.వచ్చే సంవత్సరం నుండి యోగా డిప్లమాకోర్సును విశ్వవిద్యాలయంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. 24న నిర్వహించనున్న 3వ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 7 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందరి సహకారంతో ఈ స్నాతకోత్సవాన్ని జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. కె. రాజశేఖర్, ప్రిన్సిపల్ డా. ఎన్. కిశోర్, ఓఎస్‌డి మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ రీసెర్చ్ సెల్ ప్రొ॥ పిండి పవన్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ నాగభూషణం, జాయింట్ డైరెక్టర్ నూర్జహాన్, అసిస్టెంట్ ప్రొ॥ ఎన్. కుమార స్వామి, పిఆర్ఓ అర్జున్‌కుమార్, ఎపిఆర్ఓ డా. రఘు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట,నవంబరు 22 ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజలకు అందు బాటులోకి ఉండే విధంగా అవసరమైన మేరకు మన ఇసుక వాహనం ద్వారా ప్రజలు ఇసుకను బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ప్రజల గృహావసరాలకు ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో మంగళవారం నుండి లింగాల్‌చెడ్ ద్వారా మన ఇసుక వాహనం వెబ్‌సైట్‌లో బుక్ చేసు కోవాలని కోస్గి, మద్దూరు, దామరగిద్ద, నారాయణపేట, ధన్వాడ, కోయిల్‌కొండ ప్రజలకు ట్రాక్టర్ ద్వారా చేరవేయడం జరుగుతుందన్నారు. రిచ్ ప్రారంభించిన చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సిసి కెమెరాలు, చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. మన ఇసుక వాహనంలో ట్రాక్టర్ పెట్టదలచిన వారు ఎడి మైన్స్ అధికారులను సంప్రదించి ట్రాక్టర్ పత్రాలను అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దూరాన్ని బట్టి ఇసుక ధరను కేటాయించడం జరుగుతుందని ప్రజలకు నిర్దేశించిన సమయానికి ఇసుక అందేలా చూడాలన్నారు. మన ఇసుక వాహనంలో టిప్పర్ ద్వారా తరలించేందుకు టిప్పర్ యజ మానులు ముందుకు వచ్చి తమ టిప్పర్‌ను రిజస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.దాసరిదొడ్డి, ఓబులాపూర్ గ్రామాల నుండి జిల్లాకు 200 కి.మీ.ల పరిధిలో ఎక్కడికైనా ఇసుక తరలించేందుకు వెసులుబాటు కల్పిస్తూ మన ఇసుక వాహనంలో ఇసుకకై బుక్ చేసుకోవాలని టిప్పర్ ద్వారా ఇసుకను తరలించేందుకు టిప్పర్‌లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సమావేశంలో విజయ్‌కుమార్ ఎడి మైన్స్, వీరస్వామి ఆర్టీఓ,



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

రజని ప్రాజెక్టు మేనేజర్, కిరణ్‌కుమార్, జగదీశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# లక్ష్యం చేరుకునే విధంగా పనులు చేపట్టాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష

**వనపర్తి ప్రతినిధి,నవంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, హరితహారం, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ పథకం కింద చేపట్టిన పనులను లక్ష్యం చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశం మందిరంలో ఎంజి ఎన్ఆర్ ఈజిఎస్, తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, హరితహారం పథకం కింద చేపట్టిన వివిధ పనుల పురోగతిపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణకు క్రీడా ప్రాంగణాల పనులను వెంటనే పూర్తి చేయాలని, హరితహారం మొక్కలకు బ్యాగులు నింపటం పనుల లో జాప్యం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత అధికారులు కూలీల సంఖ్యను పెంచి లక్ష్యాన్ని చేరుకో వాలని ఆమె సూచించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలను సంరక్షించాలని, ప్రతిరోజు క్రమం తప్పక నీరు అందించాలని ఆమె సూచించారు. నర్సరీలలో కలుపు మొక్కలను తొలగించాలని ప్రతి నర్సరీలో మునగ చెట్లను పెంచాలని ఆమె సూచించారు. గ్రామ, మండల,జిల్లా స్థాయిలలో పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆమె ఆదేశించారు. లేనిపక్షంలో చర్యలు తీసుకోబడునని ఆమె సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్(లోకల్‌బాడీ) ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ వైకుంఠధాము లు,సెగ్రిగేషన్ షెడ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారి వెంబడి మొక్కలు నాటాలని ఆయన సూచించారు.ఈనెల 25వ తేదీవరకు నేషనల్ పంచాయతీ అవార్డుకు చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. నర్సరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. డిఆర్‌డిఓ మాట్లాడుతూ తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు (269) లక్ష్యంగా ఉండగా, 211 పూర్తి చేసినట్లు, 19 పురోగతిలో ఉన్నట్లు, రెండు, మూడు రోజుల్లో పూర్తిచేయడం జరుగుతుందని ఆయన సూచించారు. 255 గ్రామ పంచాయతీలలో హరితహారం నర్సరీల లక్ష్యంగా ఉండగా, 199 పూర్తి చేసినట్లు ఆయన వివరిం చారు. తెలంగాణకు హరితహారం నర్సరీ పనులు త్వరగా పూర్తి చేస్తున్నట్లు డిఆర్‌డిఓ నరసింహులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్ భాష, హాజరైన అధికారులు

తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు టికెపి పనులు త్వరగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. నర్సరీ గురించి మాట్లాడుతూ బ్యాగ్ ఫిల్లింగ్ 40వేలు తక్కువ కాకుండా చేయడమే కాక అద నంగా లేబర్ తీసుకుని పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ పంచాయతీ అవార్డుల లాగే కేంద్రీ య జలజీవన్ పథకం ద్వారా జూమ్ మీటింగ్ నిర్వహించి,ర్యాంకింగ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, డిపిఓ సురేష్, డిప్యూటి సీఈఓ, అడి షనల్ డిఆర్‌డిఓ కృష్ణయ్య,ఎంపిడిఓలు, ఏపిఓలు, డిఎల్‌పిఓలు, ఎంపిఓలు, సిబ్బంది పాల్గొన్నారు.